W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

20-9-2025


## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిగా సుమన్

### త్వరలో 'శ్రీనన్న అందరివాడు' బయోపిక్



09

తెలంగాణ రాజకీయాల్లో కీలక నేతగా, ప్రస్తుత రెవెన్యూ శాఖ మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జీవిత ప్రస్థానం వెండితెరపై ఆవిష్కృతం కానుంది. ఆయన జీవిత కథ ఆధారంగా ఓ బయోపిక్ తెరకెక్కుతుండటం ప్రస్తుతం ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో పొంగులేటి పాత్రను ప్రముఖ సీనియర్ నటుడు సుమన్ పోషించనున్నారు.



05

## సింగరేణి సీఎండీ బలరామ్‌కు మరో అవార్డు

సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో నడుపుతూ గత ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో పాటు వివిధ వ్యాపార విస్తరణ చర్యలతో సంస్థకు గట్టి ఆర్థిక పునాదులు వేసిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కు మరో ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది.



03

## అభివృద్ధికి దూరం.. ప్రగతి మైదానం..!

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బర్లిఫిట్ ఏరియాలో క్రీడాకారుల సాధన కొరకు ఇతర అవసరాల నిమిత్తం ఏర్పాటైన ప్రగతి మైదానంలో ప్రగతి కనిపించడం లేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మైదానం ముఖద్వారం వద్ద మట్టి కొట్టుకుపోయి పెద్ద గొయ్యి ఏర్పడింది.



# యూరియా కోసం యుద్ధం

## రైతుల తోపులాట..తొక్కిసలాట

- కారేపల్లి సొసైటీకి ఒకేసారి 3వేల మంది రైతులు
- రైతుల తోపులాటలో గాయపడ్డ ఏవో అశోక్
- ఆసుపత్రికి తరలింపు..
- సొమ్మసిల్లి పడిపోయిన కొందరు రైతులు

కారేపల్లి, మహా

యూరియా కోసం రైతులు ఒకేసారి 3000 మంది దాకా కారేపల్లి సొసైటీ కార్యాలయానికి భారీగా తరలి రావడంతో శుక్రవారం తోపులాట, తొక్కిస లాట జరిగింది. కూపన్ల కోసం రైతులు తోసుకుంటూ మండల వ్యవసాయ అధికారి అశోక్ పై పడడంతో ఆయన గాయపడ్డారు. గాయపడిన ఏఓను కారేపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి అక్కడి నుంచి ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. యూరియా కట్టల కూపన్ల కోసం భారీగా రైతులు తరలి రావడంతో మహిళా రైతులకు సొసైటీ కార్యాలయం వద్ద కౌంటర్ ఏర్పాటు చేశారు.

### 3వేల మంది రావడంతో..

పురుషులకు కారేపల్లిలోని జిన్నింగ్ మిల్లులో మరోకౌంటర్ ఏర్పాటు చేశారు. కూపన్లు ఇస్తున్నారని సమాచారం వెళ్లడంతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మూడు వేల మందికి పైగా ఒకేసారి రావడంతో రెండు కౌంటర్ల వద్ద తోపులాట జరిగింది. జిన్నింగ్ మిల్ కూపన్ల పంపిణీ కేంద్రం వద్ద ఉన్న ఏవో అశోక్ పై రైతులు తోసుకొని మీద పడడంతో ఆయన గాయపడ్డారు. తోపులాట, తొక్కిసలాటలో కొందరు రైతులు సొమ్మసిల్లి పడిపోయారు.

### రైతుల కోసంకార్యాచరణ

ఖమ్మం రూరల్ ఎసిపి తిరుపతి రెడ్డి కారేపల్లి వచ్చి కూపన్ల పంపిణీ పై మండల అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వచ్చిన రైతులందరి పేర్లను గ్రామాల వారీగా నమోదు చేసుకుని వారందరికీ కూపన్లు మరో రెండు రోజుల్లో వారి గ్రామాలకి అధికారులు వచ్చి పంపిణీ చేసే విధంగా రైతులతో మాట్లాడి కార్యచరణ రూపొందించారు. జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, సహకార శాఖ జిల్లా అధికారి గంగాధర్ కారేపల్లి సొసైటీ కార్యాలయాన్ని సందర్శించి రైతుల కోసం ఇంకా కొన్ని కౌంటర్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఆఫీస్ రూమ్ దగ్ధం

**బూర్గంపహాడ్. మహా:** ఐటిసి పిఎస్పిడి కర్మాగారంకు ప్లాంక్లు పంపించేటటువంటి రామకృష్ణ ఇండస్ట్రియల్ ఆఫీస్ రూమ్ షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధమైనది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని సారపాక భాస్కర్ నగర్ ప్రాంతంలో ఉండేటటువంటి రామకృష్ణ ఇండస్ట్రియల్ లో ఈరోజు ఉదయం సుమారు 7:30 గంటల సమయం నందు షార్ట్ సర్క్యూట్ జరగడం వల్ల ప్రమాదం చోటుచేసుకుంది ఈ ప్రమాదంలో సుమారు 35 వేలు ఖరీదు చేసే 7 గన్ మిషన్లు, ప్లే వుడ్ కటింగ్ చేసే మిషన్, 10 మేకుల బాక్సులు, కంప్యూటర్ సిస్టం, పూర్తిగా దగ్ధమైనట్టు తెలియజేసిన రామకృష్ణ ఇండస్ట్రియల్ సూపర్వైజర్ సుమన్ స్థానికులు సమాచారం ఇవ్వడం వల్ల తెలిసినట్లుగా తెలియజేసిన సూపర్వైజర్ సుమన్

## పరామర్శలతో బిజీగా మాజీ ఎమ్మెల్యే రేగా



**మణుగూరు, మహా:** బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు శుక్రవారం పరామర్శలతో బిజీగా గడిపారు. మణుగూరు మండలం విప్పలసింగారం గ్రామానికి చెందిన ఇర్ప స్వాతి డెంగ్యూ జ్వరంతో మృతి చెందగా ఆమెకు నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపి సంతాపం వ్యక్తం చేశారు. అదే గ్రామానికి చెందిన పాల్వంచ మహేష్ ఐలాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. సంతాపం వ్యక్తం చేస్తూ తన సానుభూతిని ప్రకటించారు. అలాగే తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, మణుగూరు బిఆర్ఎస్ నాయకుడు మచ్చ ఏడుకొండలు ఇటీవల పరమాపదించగా, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఏడుకొండలు కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీని ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పోషం నరసింహారావు, ముత్యం బాబు, కుర్రి నాగేశ్వరరావు, ప్రభుదాస్, కుంటా లక్ష్మణ్, వట్టం రాంబాబు, జావిద్ భాష, బూదిదేను శ్రీను, కంసాల గోవిందరావు, గుడిపూడి సత్యనారాయణ, కోడి నరసింహారావు, కొమ్ముగంటి వెంకటేశ్వర్లు, బొగ్గు శ్రీను, సుర్యప్రకాశ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాములు మృతి పార్టీకి తీరని లోటు



**ముదిగొండ, మహా:** నూకల రాములు మరణం మమ్మల్ని ఎంతో దిగ్భ్రాంతి గురి చేసిందని ముదిగొండ మండలం టిడిపి కమటి నాయకులు, కార్యకర్తలు అన్నారు. మండల పరిధిలోని మేడేపల్లి గ్రామానికి చెందిన నూకల రాములు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ఎన్నో ఎటు దొరుకు వచ్చిన టిడిపి పార్టీకి అండదండగా ఉంటూ పార్టీ భలోతానికి ఎంత కృషి చేశాడని ఆ పార్టీ నాయకులు మరొకసారి గుర్తు చేసుకున్నారు. నిన్న మధ్యాహ్నం ఖమ్మంలో గుండెపోటు రావడంతో అక్కడే కుప్పకూలి పడిపోవడంతో స్థానికుల గుర్తించి హుటా హుటిన ఆసుపత్రి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయింది. అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు.

## ఖమ్మం ఆధునిక కబడ్డీ అసోసియేషన్ సంఘం ఏర్పాటు





**కామేపల్లి, మహా:** కామేపల్లి మండల పరిధిలోని కెప్టెంబర్ గ్రామంలో శుక్రవారం ఖమ్మం ఆధునిక కబడ్డీ సంఘం ఎంపిక వారు పత్రిక ప్రకటన మహా మీడియా అందిన సమాచారం మేరకు ఆ సంఘ అధ్యక్షునిగా అరేం రవి, ప్రధాన కార్యదర్శిగా ఈసం రంగారావు, ట్రెజరీగా అన్నారపు శ్రీనివాస్ రెడ్డి, కమిటీ నేను కూడా జరిగిందని రవికుమార్ మీడియా ద్వారా తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న రోజుల్లో క్రీడల అభివృద్ధి కోసమే మా సంఘం పనిచేస్తుందని అందుకోసమే ఈ సంఘం ఏర్పాటు హైదరాబాదులోని దోమలగూడ లో కమిటీ ఎన్నిక జరిగిందని తెలిపారు, ఈ కమిటీ మొత్తం కూడా నూతన క్రీడా విధానాన్ని అవలంబిస్తూ గ్రామీణ క్రీడలను ప్రోత్సాహం కల్పిస్తూ క్రీడాకారుల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు.

# మణుగూరు ప్రాంతానికి ఉజ్వల భవిష్యత్తు

### ఐఎన్ టియుసి ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు



**మణుగూరు, మహా:** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని కెపియుజి గని గేటు వద్ద పిట్ కార్యదర్శి పొదిల రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఏరియా ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, ఏరియా శాఖ కార్యదర్శి అబ్దుల్ రవూఫ్ లు4 పాల్గొని ప్రసంగించారు. మణుగూరు ప్రాంతానికి భవిష్యత్తు వెలుగులమయం అవుతుందని, ఓపెన్‌కాస్ట్ గని విస్తరణకు 18 ఏళ్లపాటు అనుమతులు లభించాయని, అలాగే ఓపెన్‌కాస్ట్%-%2 డిప్ భాగం కోసం టెండర్లు ద్వారా సాధించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కృష్ణంరాజు వివరించారు. దీనికి సంబంధించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందని, కాబట్టి కార్మికులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఏఐటీయూసీ ద్వంద్వ వైఖరిని ఎత్తిచూపుతూ, చైర్మన్ స్థాయి నిర్మాణ సమావేశాన్ని బహిష్కరించడం కార్మికులకు నష్టం కలిగించిందని విమర్శించారు. ఏఐటీయూసీ ఇచ్చిన హామీలు సొంత ఇల్లు, ముప్పై లక్షల రుణం, మూడు వందల గజాల స్థలం, పేరుమార్పులు, అదనపు సౌకర్యాలపై ఆదాయపు పన్ను మాఫీ, ఎన్ మైనస్ వన్ వంటి వాగ్దానాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. సింగరేణి లాభాల్లో కార్మికులకు వాటా పంపిణీపై కొందరు అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, కానీ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి అధ్యక్షుడు, ఐఎన్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి జనక్ ప్రసాద్ ఈ అంశాన్ని ఇప్పటికే యాజమాన్యంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. రాబోయే రెండు మూడు రోజుల్లో ఈ విషయంపై ప్రభుత్వమే అధికారిక ప్రకటన చేస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో ఐఎన్ టీయూసీ నాయకులు దడిగల అభిలాష్, కర్రి మహేష్, కెపియుజి గని ఉద్యోగులు, ఐఎన్టియూసీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 21 నుండి రెజ్లింగ్ శిక్షణ శిబిరం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమేచూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ నుండి 10 రోజులపాటు కొత్తగూడెం 3ఇంక్లైన్ లోనీ తెలంగాణ క్రీడా మైదానం నందు రెజ్లింగ్ శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ నెల నుండి ప్రారంభం కానున్న స్కూల్ గేమ్స్, సీఎం కప్, అసోసియేషన్ లు నిర్వహించే రెజ్లింగ్ పోటీలలో జిల్లా క్రీడాకారులు పాల్గొని సత్తా చాటి పతకాలు గెలుపొందేందుకు గాను ఈ 10 రోజులపాటు రెజ్లింగ్ లో ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు కాశీ హుస్సేన్ వివరించారు. ఉదయం సాయంత్రం కూడా నిర్వహించనున్న ఈ శిబిరాన్ని జిల్లాలోని బాలబాలికలు యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ సెల్ 9949761181ను సంప్రదించాలని కాశీ హుస్సేన్ పేర్కొన్నారు.

## గిరిజన పాఠశాలకు ఫర్నిచర్ పంపిణీ



**మణుగూరు, మహా :** మణుగూరు మండల పరిధిలోని విప్పల సింగారం గిరిజన ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఎస్ఎంఎస్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో సామాజిక బాధ్యత కార్యక్రమంగా శుక్రవారం పాఠశాల ఫర్నిచర్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వలస ఆదివాసి గ్రామాలైన బుగ్గ, ఖమ్మం తొగు తో పాటు విప్పల సింగారం గిరిజన ప్రాథమిక పాఠశాలలకు బల్లలు, టేబుల్స్, ఫర్నిచర్ అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థతోపాటు సింగరేణి అనుబంధ సంస్థలు తమ సామాజిక బాధ్యతలను నిర్వర్తిస్తున్నాయని, వీటిలో భాగంగానే సిఎస్ఆర్ నిధులతో పరిసర ప్రాంత అభివృద్ధికి మౌలిక సదుపాయాలకు కృషి చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి టి శ్రీనివాసరావు, మండల విద్యాధికారి డి స్వర్ణజ్యోతి, ఎస్ఎంఎస్ లిమిటెడ్ ప్రధాన అధికారి సివి రెడ్డి, మానవ వనరుల అధికారి ఎం శ్రీహరి రావు, ఎస్ఎంఎస్ఎల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
20-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# అభివృద్ధికి దూరం..
# ప్రగతి మైదానం..!

- అద్వానంగా వాకింగ్ ట్రాక్
- ముఖద్వారం వద్ద ఏర్పడిన గొయ్యి
- శిధిలావస్థలో మరుగుదొడ్లు
- పట్టించుకోని మున్సిపాలిటీ







**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బర్లిఫిట్ ఏరియాలో క్రీడాకారుల సాధన కొరకు ఇతర అవసరాల నిమిత్తం ఏర్పాటైన ప్రగతి మైదానంలో ప్రగతి కనిపించడం లేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మైదానం ముఖద్వారం వద్ద మట్టి కొట్టుకుపోయి పెద్ద గొయ్యి ఏర్పడింది. దీంతో మైదానంలో సాధన కోసం వచ్చే క్రీడాకారులకు ఇబ్బందికరంగా మారడంతో పాటు ప్రమాదం పొంచి ఉంది. అంతేకాకుండా వాకింగ్ ట్రాక్ కూడా అధ్వానంగా మారడంతో నడిచేందుకు వీలు లేకుండా అసౌకర్యాన్ని కలిగిస్తుంది. మరుగుదొడ్లు కూడా శిథిలావస్థలో ఉన్నాయి. ఈ ప్రగతి మైదానంలో క్రీడాకారులు సాధన చేయడంతో పాటుగా వివిధ రకాల పోటీలు సైతం జరుగుతుంటాయి. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఇదే మైదానంలో కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అలాంటి ప్రగతి మైదానమును ప్రగతిలోకి తీసుకు రాకుండా మున్సిపల్ కార్పొరేషన్ అధికా రులు నిర్లక్ష్యం చూపిస్తున్నట్లుగా ప్రజలు విమర్శిస్తు న్నారు. మైదానం అద్వాన పరిస్థితిని గమనించిన కొందరు క్రీడాకా రులు సాధన కోసం వచ్చేందుకు ఇష్టప డడం లేదు. ఒక దిక్కు అపరిశుభ్రత మరొక దిక్కు కనీస సదుపాయాలు లేకపో వడం వల్ల క్రీడాకారులకు ఇబ్బందిగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించి ప్రగతి మైదానంలో శుభ్రత, మంచినీటి వసతి కల్పించడంతోపాటు పలు రకాల సదుపాయాలను కల్పించాలని క్రీడా సంఘాల నాయకులు కోరుతున్నారు.

# కార్మిక హక్కుల సాధనకై ఏఐటీయూసీ ధర్నా

**మణుగూరు, మహా :** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మణుగూరు ఏరియా సింగరేణి జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఏరియా జిఎం దుర్గం రామచందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ మాట్లాడుతూ, ఏఐటీయూసీ సింగరేణి ఎన్నికల్లో గుర్తింపు సంఘంగా ఎన్నికైన తర్వాత డైరెక్టర్ స్థాయిలో రెండుసార్లు, చైర్మన్ స్థాయిలో ఒకసారి కార్మికుల న్యాయమైన డిమాండ్లపై ఒప్పందాలు కుదిరినా యాజమాన్యం ఒప్పందాల మేరకు సర్క్యులర్లు విడుదల చేయడంలో జాప్యం చేస్తోందని విమర్శించారు. వెంటనే అన్ని సర్క్యులర్లు జారీ చేయాలని, గడచిన ఆర్థిక సంవత్సర లాభాలను ప్రకటించి 35 శాతం వాటా కార్మికులకు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సొంత ఇల్లు పథకం, అదనపు సౌకర్యాలపై ఆదాయపు పన్ను మినహాయింపు, బదిలీ విధానం, తొలగింపబడ్డ కార్మికులకు మరో అవకాశం, కాంట్రాక్టు కార్మికులకు ఉన్నత స్థాయి కమిటీ సిఫారసుల మేరకు వేతనాలు చెల్లించడం, వైద్య బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. మణుగూరు ఏరియా భవిష్యత్తు మనుగడ కోసం పీకే ఓపెన్‌కాస్ట్%-%2 డిప్ భాగం సింగరేణికి దక్కేలా యావత్ మణుగూరు కార్మిక వర్గం ఏకమై పోరాడాలని ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు ఎంవి రాం నరసయ్య, సహాయక బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, సంయుక్త కార్యదర్శి పుల్లారావు, ఆఫీసు బేరర్లు ఆవుల నాగరాజు, గోలి గంగాధరరావు, ఆధర్ల సురేందర్, పిట్ కార్యదర్శులు జి శ్రీనివాసరావు, బంగారి రవికుమార్, సాయి ప్రకాశ్ చారి, నాగుల సతీష్, తెన్నేటి నారాయణ, హిమాముద్దీన్, నాగేశ్వరరావు, నరహరి తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం

## ప్రభుత్వానికి భారీగా గండి కొడుతున్న నకిలీ డీడీలు



**బూర్గంపహాడ్ మహా:** బూర్గమోహడ్ మండలం లో ఇసుక అక్రమ రవాణా నిరంతరం కొనసాగుతోంది. మైనింగ్, శాఖల పర్యవేక్షణ లోపం కారణంగా ప్రభుత్వానికి రావాల్సిన కోట్లా రూపాయల ఆదాయం పడిపోతుంది. నకిలీ డిమాండ్ డ్రాఫ్టలు (డీడీలు) ఉపయోగించి అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. ఇసుక రవాణాకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, మైనింగ్ శాఖ నిర్దేశించిన ప్రాంతాల నుండి మాత్రమే ఇసుకను తీయాలి. లారీల ద్వారా రవాణా చేయడానికి ముందు, రవాణా రుసుము మరియు ఇతర పన్నుల కోసం డిమాండ్ డ్రాఫ్ట్ (డీడీ) చెల్లించాలి. ఈ డీడీలను సంబంధిత బ్యాంకుల నుండి పొందాలి, వాటిని మైనింగ్ అధికారులకు సమర్పించిన తర్వాత రవాణాకు అనుమతి లభిస్తుంది. అయితే, పినపాక నియోజకవర్గ%శీ%లో అక్రమార్కులు నకిలీ డీడీలను తయారు చేసి, వాటిని వందల లారీలకు అమ్ముతున్నారు. ఈ నకిలీ డీడీలు సులభంగా తయారుచేయగలిగేలా ఉంటాయి, అసలు డీడీలకు, నకిలీ డీడీలకు మధ్య తేడాను గుర్తించడం అధికారులకు చాలా కష్టం. ఈ నకిలీ డీడీల వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం సున్నాగా మారుతోంది. నకిలీ డీడీలతో వందల లారీలలో ఇసుక తరలిస్తున్నా మైనింగ్, తదుపరి శాఖల అధికారులు నిఘా పెట్టడం లేదు. అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు. ప్రజలకు ఈ నకిలీ డీడీల గురించి తెలుస్తున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దృష్టి పెట్టి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ అక్రమాలకు ఇసుక ఆదాయం ముఠాను పట్టుకుంటే ప్రభుత్వానికి రావడమే కాకుండా అక్రమ రవాణా కూడా చాలా వరకు అదుపులోకి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వం దృష్టి పెట్టి, తనిఖీలను పెంచడం, అక్రమార్కులను కఠినంగా శిక్షించాలని కోరుతోంది. ఇలాంటి అక్రమాల వల్ల రాష్ట్ర ఆదాయం పడిపోవడమే కాకుండా, పర్యావరణానికి కూడా నష్టం వాటిల్లుతుంది. ముఖ్యంగా పినపాక మణుగూరు అశ్వాపురం బూర్గంపాడు మండలాల్లో నకిలీ డిడి దందా జోరుగా జరుగుతుంది ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. అధికారులను ప్రజలు కోరుతున్నారు

# యూరియా కోసం యుద్ధం

- సొసైటీ కి ఒకేసారి వచ్చిన 3వేల మంది రైతులు
- రైతుల తోపులాటలో గాయపడ్డ ఏవో అశోక్
- గాయపడిన ఏవోను ఆసుపత్రికి తరలింపు
- సొమ్మసిల్లి పడిపోయిన కొందరు రైతులు





**కారేపల్లి, మహా:** యూరియా కోసం రైతులు ఒకేసారి 3000 మంది దాకా కారేపల్లి సొసైటీ కార్యాలయానికి భారీగా తరలి రావడంతో శుక్రవారం తోపులాట, తొక్కిసలాట జరిగింది. కూపన్ల కోసం రైతులు తోసుకుంటూ మండల వ్యవసాయ అధికారి అశోక్ పై పడడంతో ఆయన గాయపడ్డారు. గాయపడిన ఏఓను కారేపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి అక్కడి నుంచి ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. యూరియా కట్టల కూపన్ల కోసం భారీగా రైతులు తరలి రావడంతో మహిళా రైతులకు సొసైటీ కార్యాలయం వద్ద కౌంటర్ ఏర్పాటు చేశారు, పురుషులకు కారేపల్లిలోని జిన్నింగ్ మిల్లులో మరోకౌంటర్ ఏర్పాటు చేశారు. కూపన్లు ఇస్తున్నారని సమాచారం వెళ్లడంతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మూడు వేల మందికి పైగా ఒకేసారి రావడంతో రెండు కౌంటర్ల వద్ద తోపులాట జరిగింది. జిన్నింగ్ మిల్ కూపన్ల పంపిణీ కేంద్రం వద్ద ఉన్న ఏవో అశోక్ పై రైతులు తోసుకొని మీద పడడంతో ఆయన గాయపడ్డారు. తోపులాట, తొక్కిసలాటలో కొందరు రైతులు సొమ్మసిల్లి పడిపోయారు. ఖమ్మం రూరల్ ఎసిపి తిరుపతి రెడ్డి కారేపల్లి వచ్చి కూపన్ల పంపిణీ పై మండల అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వచ్చిన రైతులందరి పేర్లను గ్రామాల వారీగా నమోదు చేసుకుని వారందరికీ కూపన్లు మరో రెండు రోజుల్లో వారి గ్రామాలకి అధికారులు వచ్చి పంపిణీ చేసే విధంగా రైతులతో మాట్లాడి కార్యచరణ రూపొందించారు. జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, సహకార శాఖ జిల్లా అధికారి గంగాధర్ కారేపల్లి సొసైటీ కార్యాలయాన్ని సందర్శించి రైతుల కోసం ఇంకా కొన్ని కౌంటర్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు.

# మంగా టీచర్ పదవి విరమణ



**సత్తుపల్లి,సెప్టెంబర్19: మహా:** పట్టణ పరిధిలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన జ్యోతి నిలయం హైస్కూల్ లో 39 సంవత్సరాల పాటు సాంఘిక శాస్త్రం అధ్యాపకురాలిగా విధులు నిర్వర్తించిన మిరియాల మంగమ్మ శుక్రవారం పదవి విరమణ చేశారు. ఈ వేడుకను పాఠశాల సహోపాధ్యాయులు,కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎం.ఈ.వో నక్కా. రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సన్మాన గ్రహీత మంగా టీచర్,అగస్టీన్ రాజు దంపతులను ఎం.ఈ.ఓ శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకురాలిగా సుమారు 39 సంవత్సరాలు విధులు నిర్వర్తించి అనేకమంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఘనత మంగా టీచర్ కు దక్కుతుందని ప్రశంసించారు. పదవి విరమణ అనంతరం మంగ టీచర్ విశ్రాంతి సమయాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిసిలియమ్మ, ప్రధానోపాధ్యాయురాలు కీర్తి, విచారణ గురువులు ఫాదర్ కృపాచారి, ఇతర పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిరియాల జయరాజు,నక్క మోహన్ రావు,కొండా ప్రభుదాసు,చెరుకు శ్రీనివాస్, మధుసూదనాచారి,ఇతర అధ్యాపకులు, కుటుంబ సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి సీఎండీ బలరామ్‌కు మరో అవార్డు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో నడుపుతూ గత ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో పాటు వివిధ వ్యాపార విస్తరణ చర్యలతో సంస్థకు గట్టి ఆర్థిక పునాదులు వేసిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కు మరో ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సంస్థల నాయకుల కేటగిరీలో అత్యుత్తమ సీఎండీగా గుర్తిస్తూ ప్రతిష్టాత్మక ఏసియా పసిఫిక్ హెచ్ఆర్ఎం కాంగ్రెస్ వారు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డును బెంగళూరులో గురువారం నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో ఆయన స్వీకరించారు. సింగరేణి సీఎండీ బలరామ్ సంస్థ ఆర్థిక వ్యవహారాలలో ఫైనాన్షియల్ ఇంజినీరింగ్ ప్రక్రియ చేపట్టి సంస్థకు బలమైన ఆర్థిక పునాది వేశారు. ముఖ్యంగా సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రమైన ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించడంలో కీలకపాత్ర పోషించారు. వ్యాపార







విస్తరణ చర్యల్లో భాగంగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించడం కోసం రెండు ఏజెన్సీలను ఏర్పాటు చేసుకొని అధ్యయనం జరుపుతున్నారు. కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కూడా దక్కించుకోవడం విశేషం. రాజస్థాన్ లో సోలార్, థర్మల్ ప్లాంట్ల ఏర్పాటుకు ఒప్పందం చేసుకోవడంలో ప్రత్యేక చొరవ చూపారు. ముఖ్యంగా కార్మిక సంక్షేమ కార్యక్రమాలు, సమీప గ్రామాల్లో సామాజిక బాధ్యత కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేయడాన్ని నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రశంసించారు. అదే సమయంలో కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా కార్మికులందరికీ కోటి రూపాయల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. సంస్థ వ్యాపార విస్తరణలోనే కాకుండా పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్వయంగా 20 వేలకు పైగా మొక్కలు నాటడాన్ని కొనియాడారు. గత ఏడాది కాలంగా చేపట్టిన విస్తృత అభివృద్ధి సంక్షేమ సీఎస్ఆర్ కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు బహూకరించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. తనకు ప్రతిష్టాత్మక అవార్డు రావడంపై బలరామ్ హర్షం వ్యక్తం చేస్తూ ఇది సింగరేణి కార్మికులు, అధికారుల సమష్టి కృషికి దక్కిన గుర్తింపు అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణిని విశ్వవ్యాప్తం చేయడానికి ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఈస్టర్న్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ఇన్ మేనేజ్మెంట్ (కోల్కతా) ఛైర్మన్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.పి.బెనర్జీ, అడ్వాంటెజ్ గ్రూప్ వ్యవస్థాపకురాలు స్మితి భట్ దియోరా తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స

- 8కిలోల కాంప్లెక్స్ ఓవేరియన్ ట్యూమర్ విజయవంతంగా తొలగింపు
- వైద్యుల బృందానికి ప్రత్యేక అభినందనలు





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** కొత్తగూడెంలోని సింగరేణి మెయిన్ హాస్పిటల్ శుక్రవారం 65 ఏళ్ల వయస్సు గల మహిళకు 8కిలోల బరువు గల కాంప్లెక్స్ ఓవేరియన్ ట్యూమర్ ను వైద్యుల బృందం విజయవంతంగా తొలగించారు. రోగి అనేక ప్రైవేట్ హాస్పిటల్ లలో తిరిగి ఎక్కడ కూడా శస్త్రచికిత్స చేయడం క్లిష్టం అని తెలిపిన తర్వాత సింగరేణి ప్రధాన ఆసుపత్రికి రావడం జరిగిందని వైద్యులు పేర్కొన్నారు. రోగి హైపర్ టెన్షన్, అనీమియా ఇతర కో-మోర్బిడిటీలతో బాధపడుతున్నట్లుగా తెలిపారు. వైద్యుల బృందం ఆమెను క్షుణ్ణంగా పరిశీలించి శస్త్రచికిత్స చేసినట్లుగా చెప్పారు. అంతేకాకుండా ఇటీవల ఆసుపత్రిలో ఇలాంటి కాంప్లెక్స్ ఓవేరియన్ ట్యూమర్ కేసు విజయవంతంగా పూర్తి చేసినట్లుగా పేర్కొన్నారు. వరుసగా రెండు ప్రధాన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా సింగరేణి మెయిన్ హాస్పిటల్ వైద్యుల నైపుణ్యం అత్యాధునిక వైద్య సదుపాయాలు మరొక్కసారి నిరూపితం కావడంతో పలువురు అభినందిస్తున్నారు. విజయవంతమైన శస్త్రచికిత్సలో గైనకాలజీ, అనస్థీషియా, నర్సింగ్ పారామెడికల్ బృందాలు సమన్వయంతో పనిచేసినట్లుగా తెలిపారు. రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు చెప్పారు. ఈ శస్త్రచికిత్స లో సింగరేణి ప్రధాన ఆసుపత్రి గైనకాలజిస్ట్ మాలతి, జనరల్ సర్జన్ వినూత్న, అనస్థియలిస్ట్ లు కాళేశ్వర్, కృష్ణమూర్తి, రవళి తదితరులు పాల్గొన్నారు. ఈ సర్జరీ లలో పాల్గొన్న వైద్య సిబ్బందిని చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్, అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఉష అభినందించారు.

# చింతకాని సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వీరేందర్



**చింతకాని, మహా:** చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ గా వీరేందర్ శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించారు.మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్ ఐ వీరేందర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం చింతకాని మండల ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జొన్నలగడ్డ మల్లీశ్వరి,కార్యదర్శి వెన్నబోయిన సురేందర్,ప్రెస్ క్లబ్ సలహాదారుడు గండరాపు రామారావు,కోశాధికారి గొర్రెముచు కరుణాకర్,కార్యవర్గ సభ్యులు శెట్టి సురేష్,జొన్నల గడ్డ సందీప్ రెడ్డి,గంటల తిరుమల చారి,పిచ్చయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చేబ్రోలు



**బోనకల్ మహా:** రామకృష్ణ,వినీల దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన చేబ్రోలు,గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి రవి. ఈరోజు రావినూతల ఎస్సీ కాలనీలో తాళ్లూరి ఇస్సాకు,మంగమ్మ దంపతుల కుమారుడు రామకృష్ణ, బూసిపోగు నాగయ్య, లక్ష్మి కుమారి దంపతుల కుమార్తె వినీల వివాహం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు ,నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లూరు రవి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాళ్లూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి రవి, తాళ్లూరి వెంకటేశ్వర్లు, తాళ్లూరు డేవిడ్,కిన్నెర జాన్, తాళ్లూరి రాంబాబు, ఇండ్ల నాని,కొత్తపల్లి నవీన్,తాళ్లూరి స్వామి, తాళ్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భవనాల శాఖ అధికారులు పేసా చట్టంపై చిన్న చూపు

**కామేపల్లి , మహా:** మండలంలో రోడ్డు భవనాల శాఖ అధికారులు పేసా చట్టంపై చిన్నచూపు చూస్తూ చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తున్న వైనం కనిపిస్తుంది, ఖమ్మం - ఇల్లందు ప్రధాన రహదారి వెంబడి మండలంలో పండితాపురం నుండి ఊట్కూరు గ్రామం వరకు చెట్లు పెరిగాయి, ప్రస్తుతం రోడ్డును కమ్మేస్తున్న క్రమంలో సుమారు 12 కిలోమీటర్ల దూరంగా రోడ్డు కిరువైపుల చెట్ల మండలం నరికి వేయడం కోసం స్థానిక గ్రామాలలో,ప్రజలతో పేసా చట్టం ద్వారా గ్రామసభలు నిర్వహించి చెట్టు నరికి వేయడం మొదలు పెట్టాల్సి ఉంటుంది, అదేమీ లేకుండా ఆ శాఖ స్థానికలకు కాకుండా స్థానికేతులకు గుట్టు చప్పుడు కాకుండా కాంట్రాక్ట్ ఇవ్వడానికి సిద్ధపడ్డారు, ఈ విషయం అంత రహస్యంగానే ఉంచారు, చెట్ల మండల తొలగింపులో ఏజెన్సీ పేసా చట్టం ప్రకారం గ్రామసభలు పండితాపురం, ముచ్చర్ల, లింగాల, మర్రిగూడెం, తాళ్లగూడెం, కామేపల్లి, జోగ్గుడెం, ఊట్కూరు, గ్రామాలలో ప్రత్యేకంగా గిరిజనులతో గ్రామసభలు నిర్వహించి స్థానికులకు ఇవ్వాలా స్థానికేతరులకు ఇవ్వాలా అనే నిర్ణయంతో తీర్మానం జరుపుకొని చట్ట ప్రకారం పని చేసుకోవాల్సి ఉంటుంది, కానీ సంబంధిత శాఖ వారు చట్టం గురించి తెలియక గుట్టు చప్పుడు కాకుండా తెలిసిన వ్యక్తులకు కట్టబెట్టాలి అనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం, ఈ గ్రామ సభలలో అటవీ శాఖ కూడా జోక్యం చేసుకోవాల్సి ఉంటుంది కానీ ఆ శాఖ వారు మాత్రం ఆఫీసులలో కాగితాలపై సంతకాలు పెట్టి దర్జాగా తమ ఉత్తర్వులను పంపిస్తున్నారు, అధికార యంత్రంగం ఇప్పటికైనా స్పందించి గ్రామసభ నిర్వహించి స్థానిక గిరిజనులకు పనులు ఇవ్వాలని స్థానికులకు న్యాయం చేకూరేలా చూడాలని, ఏజెన్సీ చట్టాల అమలు జరగాలి అని కోరుతున్నారు.



# పినపాక నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష

- 1,283 పనులపై మూడు గంటల పాటు సుదీర్ఘంగా సమీక్ష..
- పనుల పురోగతికి అధికారులకు ఎమ్మెల్యే దిశా నిర్దేశం..



**మణుగూరు, మహా:** మణుగూరు ప్రజాభవన్ కార్యాలయంలో పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం పినపాక నియోజకవర్గ స్థాయి పీఆర్ విభాగం ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. నియోజకవర్గంలో ప్రారంభించిన పనుల పురోగతి, జరుగుతున్న పనుల దశలు, మొదలుపెట్టాల్సిన పనుల స్థితి, ఇంకా పంపవలసిన ప్రతిపాదనల అంచనా వ్యయాలపై మూడు గంటలపాటు సమీక్ష చేపట్టారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పనులు వేగంగా పూర్తిచేయాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే పాయం అధికారులకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో మొత్తం 1,283 పనులు చేపట్టగా, వీటిలో ఉపాధి హామీ పథకం, విపత్తు నివారణ నిధి, గిరిజన సంక్షేమ నిధి, గనుల అభివృద్ధి నిధి, కార్మిక సంక్షేమ నిధి, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన వంటి గ్రాంట్లతో సీసీ రహదారులు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, వంతెనలు, బిటి రహదారులు, పాఠశాల భవనాలు, మరుగుదొడ్లు తదితర పనులు జరుగుతున్నాయి. వీటి అంచనా వ్యయం సుమారు 167 కోట్లు 60 లక్షల రూపాయలు కాగా వీటన్నిటిపై సుదీర్ఘంగా ఎమ్మెల్యే పాయం అధికారులతో సమీక్షించారు. ఈ సమీక్షలో ఇఇ సత్యనారాయణ, బూర్గంపాడు డీఇ వెంకటేశ్వర్లు, గుండాల, ఆళ్లపల్లి డీఇ రామనాథం, మణుగూరు ఏఇ వంశీ, గుండాల%–%ఆళ్లపల్లి ఇఇ వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# నూరు శాతం విద్యార్థులు హాజరు హాజరు కావాల్సిందే

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 మహా :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు నూరు శాతం ఉండాల్సిందేనని జిల్లా పరిషత్ సీఈవో దీక్ష రైనా ఆదేశించారు. మండలం లోని నేలకొండపల్లి, రాజేశ్వరపురం ఉన్నత పాఠశాలల ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేలకొండపల్లి లో ఉన్నత పాఠశాల ను పరిశీలించగా.. 530 మంది విద్యార్థులకు 404 మంది 76 శాతంఎ మాత్రమే పాఠశాలకు హాజరయ్యారు. అదే విధంగా రాజేశ్వరపురం లో 586 మంది కి 462 మంది 79 మంది హాజరయ్యారు. అలా కుదరదని నూరు శాతం హాజరు అయ్యేలా చూడాలని ఆదేశించారు. వచ్చే నెలలో మరో మారు వస్తానని విద్యార్థులు అంతా హాజరు అయ్యేలా బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో విద్యా విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇంగ్లీషు లో ఉన్న సామర్థ్యం ను స్వయంగా పరిశీలించారు. చదివించటంతో పాటు, బోర్డు పై వ్రాయించారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ను పరిశీలించారు. నాణ్యత పై విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత పై రాజీ పడొద్దని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం ను మాత్రమే అందించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రం, భవిత కేంద్రాలను తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. దివ్యాంగుల వద్ద కు వెళ్లి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు అంతా హాజరు అయ్యేలా చైతన్యం కల్పించాలని సూచించారు. విద్యార్థులు ఇంగ్లీషు లో ఇంకా ఇంప్రూమెంట్ కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇంగ్లీషు పదాలు....వ్రాయించటం, నేర్పించటం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.



# కాలు జారి పడ్డ డాక్టర్ తీవ్ర గాయాలతో ఖమ్మం తరలింపు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 మహా :** ప్రమాదవశాత్తు కాలు జారి పడటంతో వైద్యాధికారికి తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్లో పని చేస్తున్న వైద్యాధికారి రాగసుధ శుక్రవారం విధులలో భాగంగా హస్పిటల్ ఆవరణలో నడుస్తుండుగా... ప్రమాదవశాత్తు జారి పడటంతో కాలు విరిగింది. దీంతో స్థానిక వైద్యులు ప్రధమ చికిత్స చేయించి..మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. హాస్పిటల్ ఆవరణం బురదమయంగా మారటంతో బురద లో కాలు జారిపడినట్లు తెలుస్తుంది.



# ప్రతీ పల్లెలో పచ్చటి వాతావరణం ఉండాలి మొక్కల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 మహా :** ప్రతీ పల్లెలో కూడ పచ్చటి వాతావరణం తో కళకళాలాడాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని అమ్మగూడెం లో శుక్రవారం అవెన్యూ ప్లాంటేషన్ ను పరిశీలించారు. మెక్కలకు స్వయంగా నీటిని అందించారు. మొక్కల పెంపకం పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..... ప్రభుత్వం లక్ష్యం నెరవేర్చేందుకు బాధ్యత గా పని చేయాలని సూచించారు. రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు. మొక్కల పెంపకం పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పచ్చటి తివాచీ పరిచినట్లు గా ప్రతీ రహదారి కి ఇరువైపులా మొక్కలు పెంచాలని సూచించారు. నాటిన ప్రతీ మొక్కను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందని అన్నారు. చెట్ల వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి




**నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 మహా:** విద్యారంగానికి తీవ్ర నష్టం కలిగించేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణంలో జరిగిన ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ కమిటీ 18వ మహాసభలలో ప్రవీణ్ తో పాటు జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ బషీరుద్దీన్, జిల్లా కార్యదర్శి బొడ్డు మధు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు గాదే వరుణ్ కుమార్, హరీష్, నికిత అధ్యక్షతన జరిగిన మహాసభలో వారు మాట్లాడుతూ 1970 డిసెంబర్ 30 కేరళ తిరువనంతపురంలో ఏర్పడిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిరంతరం విద్యార్థుల సమస్యల పట్ల సమరశీల పోరాటాలు సాగిస్తూ విద్యార్థులకు అండగా నిలుస్తుందన్నారు. అధ్యయనం, పోరాటం లక్ష్యంతో విద్యార్థులందరూ ముందుకు పయనించాలని, అధ్యయనం అంటే పుస్తకాల చదువులే కాదని ప్రతి సమస్యను అధ్యయనం చేయాలని ప్రతి సమస్యను దాని మూలాలతో సహా పరిష్కారానికి పోరాడాలని, శ్రీశ్రీ చెప్పినట్టు కొంతమంది యువకులు పావన నవజీవన బృందావన నిర్మాతలు అనే విధంగా విద్యార్థులు అందరూ కూడా మంచి నడవడికతో, ఉద్యమ స్ఫూర్తితో, సమస్యలను ప్రతిఘటిస్తూ, ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జీవితాన్ని ప్రేమిస్తాం, మరణిస్తాం, మేము మరణించి ఎర్ర పూల వనంలో పూలై పూస్తాం, నిప్పు రవ్వల మీద నిద్రిస్తాం, ఉరికాంబాన్ని ఎగతాళి చేస్తాం అని ఉరికంబాని సైతం చిరునవ్వుతో ముద్దాడిన భగత్ సింగ్ స్ఫూర్తితో నడవాలని కోరారు. నా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమని అమరుడైన అస్సాం పులిబిడ్డ నిరంజన్ తాలుకాదారు ఆశయాల దిశగా పయనించాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన ఎర్రని బీహార్ ముద్దుబిడ్డ అవినాష్ చౌహాన్ఆశయాలు దిశగా ముందుకు సాగాలని వారు తెలిపారు.




## ముగిసిన పాఠశాలల జోనల్ క్రీడలు

**జూలూరుపాడు, సెప్టెంబర్ 19, (మహా):** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, జూలూరుపాడు మండలాలకు చెందిన పాఠశాలల జోనల్ క్రీడలను శుక్రవారం నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులకు అండర్ 14, అండర్ 17, విభాగాలలో కబడ్డీ, కోకో, వాలీబాల్ ఆటల పోటీలను నిర్వహించారు. అన్ని విభాగాలలో ఓరల్ ఛాంపియన్ విన్నర్స్ గా అన్నపురెడ్డిపల్లి విద్యార్థులు ప్రతిభ కనబరచగా, చంద్రుగొండ మండలానికి చెందిన విద్యార్థులు రన్నర్స్ గా నిలిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీలక్ష్మి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. విద్యార్థి దశలోనే మంచి అలవాట్లు అలవర్చుకొని, సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. వయస్సుతో సంబంధం లేకుండా అందరి జీవితాలతో ఆడుకుంటున్న సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని, అవసరమైతే తప్ప వినియోగించోద్దని విద్యార్థులకు తెలిపారు. బాగా చదువుకొని పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకొని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతలు పెంచాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్, అన్నపురెడ్డిపల్లి ఎంఈఓ ఆనంద్ కుమార్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, జూలూరుపాడు హెచ్ఎం లక్ష్మీనరసయ్య, పాపకొల్లు హెచ్ఎం మేరా సాహెబ్, మూడు మండలాల ఫిజికల్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ చోరీ పై సంతకాల సేకరణ

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 మహా :** ఓట్ చోరీ పై రాహుల్గాంధీ చేపట్టిన ఉద్యమం కు తోడుగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో సంతకాల సేకరణ కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి



జెర్రిపోతుల అంజిని మాట్లాడారు...దొంగ హామీలు... దొంగ ఓట్లతో గద్దెనెక్కిన మోడీ యువత ను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతీ ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను నిండా ముంచారని అన్నారు. ఇంటింటికి వెళ్లి ఓట్ చోరీ ప్రజలకు వివరించాలని సూచించారు. మోడీ, ఎన్నికల సంఘం కమ్మకై దేశ ప్రజల ఓట్లను దొంగిలించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యడవల్లి నాగరాజు, మర్రి శివ. కడియాల నరేష్, కొడిరెక్కల వినోద్, కాసాని సతీష్, గాయత్రి. పిట్టల సాయి, దేశబోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ చోరీ పై సంతకాల సేకరణ

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 మహా :** ఓట్ చోరీ పై రాహుల్గాంధీ చేపట్టిన ఉద్యమం కు తోడుగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో సంతకాల సేకరణ కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని మాట్లాడారు...దొంగ హామీలు... దొంగ ఓట్లతో గద్దెనెక్కిన మోడీ యువత ను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతీ ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను నిండా ముంచారని అన్నారు. ఇంటింటికి వెళ్లి ఓట్ చోరీ ప్రజలకు వివరించాలని సూచించారు. మోడీ, ఎన్నికల సంఘం కమ్మకై దేశ ప్రజల ఓట్లను దొంగిలించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యడవల్లి నాగరాజు, మర్రి శివ. కడియాల నరేష్, కొడిరెక్కల వినోద్, కాసాని సతీష్, గాయత్రి. పిట్టల సాయి, దేశబోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ముందస్తు ప్రణాళికతో గ్రామీణ రహదారుల నిర్మాణం

- ప్రతిగ్రామానికి పటిష్టమైన రోడ్లు నిర్మించడమే లక్ష్యం
- పల్లెలు అభివృద్ధి చెందితేనే సమాజాభివృద్ధి
- రూ.10 కోట్లతో రేగళ్ల-కరకవాగు రోడ్డు
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** రహదారుల సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ముందస్తు ప్రణాళికతో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామని నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా అభివృద్ధి జరుగుతున్న పనుల దృశ్యాలు దర్శనమిస్తాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని బంగారుచెలక, లక్ష్మీపురం, మైలారం, రేగళ్ల, గట్టుమల్ల గ్రామపంచాయితీల పరిధిలో రూ. 1.48కోట్ల డిఎంఎఫ్టి, ఎన్ఆర్ఈజిఎస్, ఎస్సిపి నిధులతో చేపట్టనున్న రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. పూర్తయిన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మండలాల పరిధిలోని రేగళ్ల–కరకవాగు రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగుకు రూ. 10కోట్లు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ రోడ్డు పూర్తయితే రవాణా సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గ్రామాల అనుసంధాన రోడ్లు, అంతర్గత రహదారులు, ప్రధాన రహదారులు పటిష్టంగా నిర్మిస్తామని భవిష్యత్తులో రవాణా సమస్యలు లేకుండా పరిస్కారం చూపెడతామన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి సాదిస్తుందని ప్రతి గ్రామంలో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు అనతికాలంలోనే సమకూరుస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, నాయకులు దారా శ్రీను, కంటెం సత్యనారాయణ, జోగా రామయ్య, నూనావత్ గోవిందు, కోడి లింగయ్య, పరుపర్తి రాజు, జోగా రాజబాబు, రమేష్, సర్వాన్, శాపావత్ రవి, జర్పుల ఉపేందర్, మాడెం ప్రసాద్, రాంబాబు, లక్ష్మీనారాయణ, ముత్తయ్య, మోహన్, ఎంపిడివో అంకుబాబు, ఆర్ఐ ప్రవీణ్, అధికారులు రవి, వీరన్న, మహాలక్ష్మి, శివలాల్, మెస్సు హుస్సేన్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు మెరుగుపడాలి

- మౌలిక వసతులకల్పనపై దృష్టి సారించా
- ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.4.50కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** పేదవిద్యార్థులు విద్యనభ్యసించే ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు మెరుగుపడాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ. 3.92కోట్ల టిజిబిఐఈ నిధులతో నిర్మించనున్న నూతన భవనాల సముదాయానికి, రూ. 58లక్షల వ్యయంతో చేపట్టనునన్న మరమ్మత్తు పనులకు శుక్రవారం అయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సకల సౌకర్యాలు కల్పించయేందుకు కృషి చేస్తున్నానని, ప్రైవేటుకు ధీటుగా పేద విద్యార్థులకు విద్యనందించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. అసౌకర్యాల వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితులను అధిగమించాల్సి అవసరం ఉందని, ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని కోరారు.



కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల వేలాదిమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది సమాజానికి అందించిందని, ఉన్నత హోదాలో ఈ కళాశాల చదివిన విద్యార్థులు ఉన్నారని ఎలాంటి విద్యాసంస్థను మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సుజాతనగర్లో జూనియర్ కళాశాలను మంజూరు చేయించడం జరిగిందని, మైనార్టీ రెసిడెంటిల్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాల, రామచంద్ర డిగ్రీ కళాశాల, పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ పాఠశాలల్లో ఎప్పటికి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, ఆర్డీవో మధు, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ కత్తి రమేష్, ఈఈ కె బుగ్గయ్య, డీఈ నాగేశ్వరాచారి, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, తహసీల్దార్ పుల్లయ్య, పంచాయతిరాజ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిగా సుమన్

## త్వరలో 'శ్రీనన్న అందరివాడు' బయోపిక్




ఖమ్మం, మహా: తెలంగాణ రాజకీయాల్లో కీలక నేతగా, ప్రస్తుత రెవెన్యూ శాఖ మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జీవిత ప్రస్థానం వెండితెరపై ఆవిష్కృతం కానుంది. ఆయన జీవిత కథ ఆధారంగా ఓ బయోపిక్ తెరకెక్కుతుండటం ప్రస్తుతం ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో పొంగులేటి పాత్రను ప్రముఖ సీనియర్ నటుడు సుమన్ పోషించనున్నారు. ఈ సినిమాకు 'శ్రీనన్న అందరివాడు' అనే పేరును ఖరారు చేశారు. మంత్రి పొంగులేటి వ్యక్తిగత జీవితంలోని ముఖ్య ఘట్టాలతో పాటు, ఆయన రాజకీయ ప్రయాణాన్ని కూడా ఈ చిత్రంలో సమగ్రంగా చూపించనున్నట్లు తెలుస్తోంది. ఒక సాధారణ స్థాయి నుంచి కీలక రాజకీయ నేతగా ఆయన ఎదిగిన తీరును ఈ చిత్రంలో ప్రధానంగా ఆవిష్కరించనున్నారు. ఈ చిత్రానికి బయ్యు వెంకట నర్సింహ రాజ్ దర్శకత్వం వహించనున్నారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్‌ను ప్రారంభించేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ చిత్రం తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, అస్సామీ భాషల్లో తెరకెక్కనుంది. కాగా, నటుడు సుమన్‌కు ఇది 103వ చిత్రం.



# మేకలతండా ఆశ్రమ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





కారేపల్లి, మహా: మేకలతండా బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు,మహిళా బోధనా సిబ్బంది కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ వేడుక జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ వెంకటరమణ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని తెలిపారు.వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించుకొని భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించిన్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటరమణ,డిప్యూటీ వార్డెన్ ఇస్లావత్ హచ్యా నాయక్, సూర్య,కనకదుర్గ,ప్రమీల, భవాని, కళ్యాణి, నీరజ, మానస, ద్రౌపతి, నాగమణి, భవాని, మోహన్, సక్రం, బాలు, భీమ,చంద్రయ్య, శ్రీరామ్, భాస్కర్ రావు ,తులసీదాస్, నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి పాఠశాల సందర్శించిన జిఎం ఎడ్యుకేషన్

## పాఠశాల అభివృద్ధికి పలు నిర్ణయాలు



**మణుగూరు, మహా:** మణుగూరు ఏరియా పివి కాలనీలని సింగరేణి ఉన్నత పాఠశాలను సింగరేణి విద్యా విభాగం ప్రధాన అధికారి, సంఘ కార్యదర్శి వెంకటాచారి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం రామచందర్, ఎస్ఓ టు జిఎం శ్రీనివాసచారి, పాఠశాల ప్రతినిధి, డిజిఎం పర్సనల్ ఎస్ రమేష్ లు సీఎం ఎడ్యుకేషన్ కు స్వాగతం పలికి పూల బకైన అందించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి, భవిష్యత్తులో సీబీఎస్ఈ విధానం ప్రవేశపెట్టే అవకాశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా విద్యా విభాగం అధికారి వెంకటాచారి మాట్లాడుతూ మణుగూరు పివి కాలనీ సింగరేణి పాఠశాల ప్రశాంత వాతావరణంలో, విద్యార్థుల అభ్యాసానికి అనువుగా ఉందని, ఉపాధ్యాయులు మంచి బోధన అందిస్తున్నారని, పదవ తరగతి ఫలితాలు దానికి నిదర్శనమని పేర్కొన్నారు. అనంతరం అన్ని తరగతులను పరిశీలించి విద్యార్థుల ప్రగతిని తెలుసుకున్నారు. అలాగే ఎన్ సీ సీ, క్రీడలు, విజ్ఞాన ప్రయోగశాలను సందర్శించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలోనే పాఠశాలకు కావలసిన కంప్యూటర్లు, అవసరమైతే అదనపు ఫర్నిచర్ కూడా అందజేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్ కళ్యాణి, సీనియర్ ఉపాధ్యాయులు వేణు, మస్తానయ్య, వెంకన్న, ఎన్సీసీ ఏఎన్ఓ నరసింహా, గైడ్ కెప్టెన్ సరిత, శారీరక విద్యా ఉపాధ్యాయుడు సాహిద్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హైస్కూల్‌లో అకస్మిక తనిఖీ

- అధ్యాపకులు పై జడ్పీ సీఈవో ఆగ్రహం..
- విద్యార్థుల హాజరు శాతం పెంచాలి..
- తగినట్లుగా ఉపాధ్యాయులు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోండి
- జిల్లా పరిషత్ సీఈవో దీక్షారైనా
- జీళ్లచెరువు ఉన్నతపాఠశాల సందర్శనలో సూచన




**కూసుమంచి, సెప్టెంబర్ 19 (మహా) :** కూసుమంచి మండలం జీళ్ళచెరువు ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా పరిషత్ సీఈఓ దీక్షా రైనా అకస్మీకంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం పై హాజరు పట్టికను పరిశీలించారు. 70శాతం హాజరు ఉండటంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు శాతం 90శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు పాటుపడాలని జిల్లాపరిషత్ సీఈవో దీక్షారైనా అన్నారు. శుక్రవారం జీళ్లచెరువు ఉన్నతపాఠశాలను ఆమె ఎంఈవో బీవీ రామాచారి, ఎంపీడీవో రాంచంద్రరావుతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులనుద్దేశించి సీఈవో మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థుల హాజరుశాతం 75శాతం మాత్రమే ఉండడంతో ఆమె 90శాతం ఉండేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకు తగినట్లుగా యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో ఏడవ తరగతి చదివే విద్యార్థుల ఆంగ్లభాషా సామర్థ్యాలను పరిశీలించారు. తరగతి గదిలోని విద్యార్థినీ, విద్యార్థులు అందరూ ఆంగ్ల అక్షరాలన్నింటిని గుర్తించగలగాలి, మూడు అక్షరాల పదాలను చదవగలగాలి, రాయగలగాలి, దీని కొరకు నెల రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని దాన్ని అనుసరించి 100శాతం కనీస సామర్థ్యాలు సాధించగలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీడీవో రామచంద్ర రావు, ఎంఈఓ బీవీ రామాచారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పైసలీవ్వమని అడిగితే నాకు చెప్పండి: పొంగులేటి

- ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో లంచగొండులపై కఠినచర్యలు
- ఇండ్లు ఇవ్వకుండానే చెల్లింపులు చేసిన నలుగురు అధికారులు సస్పెన్షన్
- 10 వేలు డిమాండ్ చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు తొలగింపు
- లంచమడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 18005995991కు కాల్ చేయండి
- డబ్బుల కోసం పేదలను వేధిస్తే 24 గంటల్లో క్రిమినల్ కేసుల నమోదు
- ఇండ్ల కోసం ఇచ్చిన నిధులను పాతబాకీకి జమ చేసే బ్యాంకులపై చర్యలు

**కూసుమంచి, మహా:** పేదవాడి సొంతింటి కలను నెరవర్చే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, చెల్లింపుల విషయంలో అవినీతికి పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించబోమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల సమస్యలు, సందేహాలకోసం గత వారం హౌసింగ్ కార్పోరేషన్‌లో ప్రారంభించిన కాల్‌సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదులపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో శుక్రవారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ విపి గౌతమ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సిజిజి) ఎడిజీ సంగ్రామ్ సింగ్ పాటిల్ తోకలిసి మంత్రిగారు సుదీర్ఘంగా సమీక్షించారు. ఏ ఏ అంశాలపై కాల్ సెంటర్‌కు ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులను అడిగి తెలుసుకొని తక్షణ చర్యలకు ఉపక్రమించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు లబ్దిదారుల నుంచి లంచం అడిగే ఇందిరమ్మ కమిటీ సభ్యులను తక్షణం కమిటీ నుంచి తొలగించి క్రిమినల్ కేసు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి సూర్యాపేట జిల్లా మధిరాల మండలం పోలుమల్ల గ్రామంలో కొండ లింగయ్య అనే వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం పదివేల డిమాండ్ చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సత్తెయ్యను, జనగాం జిల్లా దేవరుప్పల మండలం పడమటి తండాలో శివమ్మ అనే లబ్దిదారురాలి నుంచి 30 వేల రూపాయిలు ఇవ్వాలని గ్రామ పంచాయితీ సెక్రటరీ డిమాండ్ చేశారని ఫిర్యాదురాగా విచారణలో ఇందిరమ్మ కమిటీ సభ్యుని పాత్ర ఉందని తేలింది. దీంతో ఈ



అంశంపై పూర్తిస్థాయి విచారణ జరిపి 24గంటల్లో నివేదిక ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. కాల్‌సెంటర్ కు వచ్చిన ఫిర్యాదులపై మంత్రిగారుపై ఈ విధంగా స్పందించారు. అదేవిధంగా ఖమ్మం, జగిత్యాల, కొత్తగూడెం, ఆదిలాబాద్ జిల్లాల్లో ఇండ్లు మంజూరుకాని నలుగురికి వారి ఖాతాలో నిధులు జమచేసిన గ్రామ పంచాయితీ సెక్రటరీలను తక్షణమే సస్పెండ్ చేసి ఈ సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇంటి నిర్మాణ దశలను బట్టి ప్రతి సోమవారం నిధులు మంజూరు చేస్తున్నామని, అయితే కొన్ని బ్యాంకులు ఈ నిధులను లబ్దిదారుల ఖాతాలో జమచేసి పాత బకాయి కింద జమ చేసుకుంటున్నాయని, ఇటువంటి చర్యలను సహించేదిలేదని, సదరు బ్యాంకులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీనిపై రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీకి లేఖ రాయాలని హౌసింగ్ ఎండీని ఆదేశించారు. ఆధార్ నెంబర్ ఆధారంగా చెల్లింపుల్లో ఎదురవుతున్న సమస్యలను ఈనెల 25వ తేదీలోగా పరిష్కరించి దసరా పండగలోపు చెల్లింపులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఏఈలు కూడా ప్రతిగ్రామంలో లబ్దిదారుని వద్దకు వెళ్లి ఆధార్, బ్యాంకు వివరాలను పరిశీలించాలని, లబ్దిదారుడు కూడా బ్యాంకుకు వెళ్లి ఆధార్‌నెంబర్‌తో బ్యాంకు ఖాతాను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఆధార్ నెంబర్ గాని, పేరుగాని తప్పు ఉంటే గ్రామ కార్యదర్శి ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లి సరిచేసుకోవాలన్నారు. త్వరలో లబ్దిదారుడే స్వయంగా ఈ దిద్దుబాటు చేసుకొనేలా యాప్‌ను తయారుచేశామని, ఒకటి రెండు రోజుల్లో ఇది అందుబాటులోకి వస్తుందన్నారు. సాంకేతికపరంగా మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పేదలను ఇబ్బందిపెట్టి డబ్బుల వసూళ్లకు పాల్పడితే ఫిర్యాదు అందిన 24 గంటల్లోనే చర్యలు తీసుకుంటామని కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదును తక్షణం ఆయా జిల్లా కలెక్టర్, ఎస్పీకి పంపడంతోపాటు సచివాలయంలోని తన కార్యాలయానికి కూడా పంపించాలని అధికారులకు సూచించారు. ఇటువంటి ఫిర్యాదులపై తమ కార్యాలయం కూడా మానిటరింగ్ చేస్తుందని తెలిపారు. లంచమడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-5991 కు కాల్ చేసి వివరాలను తెలియజేస్తే 24 గంటల్లో యాక్షన్ తీసుకుంటామని భరోసా మంత్రిగారు ఇచ్చారు.

# విష్ణు కుమార్ పంచార్య మృతి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:**కొత్తగూడెంలోని పతంజలి ఆరోగ్య సేవా కేంద్రం నిర్వాహకులు విష్ణు కుమార్ పంచార్య అకాల మరణం చెందారు. శుక్రవారం విష్ణు కుమార్ భౌతికకాయాన్ని పలువురు సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్య సేవలను కొనియాడారు. అంతిమయాత్ర కార్యక్రమంలో విష్ణుకుమార్ సోదరులు అశోక్ కుమార్ పంచార్య, మార్వాడి సత్రం మేనేజర్ గోపాల్ పంచార్య, ఉమ్మడి ఖమ్మం జిల్లా విశ్రాంత రవాణా అధికారి ధనరాజ్ బజాజ్, అశోక్ రాటి, వల్లభ దాస్ దామోదర్ దాస్ అటాస్నియా, దుర్గ శంకర్ జాజు, శంకర్, ప్రకృతి ఆశ్రమం కోఆర్డినేటర్ సుగుణారావు, ప్రముఖ



సంఘ సేవకులు లగడపాటి రమేష్ చంద్, నరేంద్ర కుమార్ సోనీ, విమల్ అగర్వాల్ పాల్గొన్నారు.